ఈనాడు
epaper.eenadu.net

# మెట్రోలో సురక్షిత ప్రయాణమే మా ప్రాధాన్యం



ఎన్వీఎస్‌రెడ్డిని సన్మానిస్తున్న డాక్టర్ ప్రకాశ్ చౌహాన్

ఈనాడు, హైదరాబాద్: మెట్రో నిర్మాణ సమయంలో, ఆ తర్వాత ఇప్పటివరకు ఒక్క ప్రమాదం కూడా జరగలేదని ఇదొక రికార్డని హైదరాబాద్ మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. దీంతో స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరంలో అంతర్జాతీయంగా ఇచ్చే 'రోస్పాగోల్డ్' ప్రతిష్ఠాత్మక అవార్డులు వరుసగా మూడేళ్లు పొందామన్నారు. బాలానగర్‌లో ఇస్రోకి చెందిన నేషనల్ రిమోట్‌సెన్సింగ్ సెంటర్(ఎన్‌ఆర్‌ఎస్‌సీ)లో శుక్రవారం జరిగిన 54వజాతీయ భద్రతా వారోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఎన్వీఎస్‌రెడ్డి మాట్లాడుతూ.. అధునాతన సీబీటీసీ సాంకేతికతను మొదటిసారిగా తాము వినియోగించి, దేశంలోని మిగిలిన మెట్రోలకు ఆదర్శంగా నిలిచామని వివరించారు. సురక్షిత ప్రయాణం, ప్రయాణికుల భద్రత తమ ప్రాధాన్యత అని అన్నారు. ఎన్‌ఆర్‌ఎస్‌సీ డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్ చౌహాన్ మాట్లాడుతూ.. ఉద్యోగులు, సిబ్బంది శ్రేయస్సు ఇతివృత్తంగా జోడించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని వెల్లడించారు. ఎన్‌ఆర్‌ఎస్‌సీ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, సీనియర్ శాస్త్రవేత్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Date : 08/03/2025 EditionName : GREATER HYDERABAD PageNo :